క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ మద్దతుదారులు


వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులు

త్రిపురాంతకం: టీడీపీకి చెందిన పది కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. యర్రగొండపాలెం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో తామంతా వైఎస్సార్ సీపీలో చేరినట్లు తెలిపారు. త్రిపురాంతకం మండలం పాత అన్నసముద్రం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాతకోటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ఆళ్ల రామయోగిరెడ్డి, కొత్త అన్నసముద్రం సర్పంచ్ కంచుపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పల్లెపెద్ద నాగేశ్వరరావు, పచ్చగొల్ల సుందయ్య, యేసయ్య, సుధాకర్, ఏసేబు, గాజుల వెంకటేశ్వర్లు యాదవ్, వేడం వీరయ్య, కుప్పకుంట చిన్నరాములు, పల్లె రాములు, పల్లె రవిలు పార్టీలో చేరారు. వీరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్. వీరంతా జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్ సీపీలో చేరిన 50 బెస్త కుటుంబాలు


వైఎస్సార్ సీపీలో చేరిన బెస్త కుటుంబాలు

అర్ధవీడు (కంభం): అర్ధవీడు మండలం మోహిద్దీన్‌పురం సర్పంచ్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో 50 మంది బెస్త సంఘీయులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేస్తామని వారు ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ ఆర్థిక సాయం



బాధితురాలికి నగదు అందజేస్తున్న నాయకులు

బేస్తవారిపేట: మండలంలోని చెన్నుపల్లెలో అగ్ని ప్రమాదంలో పూరిగుడిసెలు దగ్ధమవడంతో వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. పూరిగుడిసెలు పూర్తిగా దగ్ధమైన కొండమల్లు లింగయ్యకు రూ.8 వేలు, కొండమల్లు ఆదిలక్ష్మమ్మ రూ.8 వేలు, మోటార్ సైకిల్ దగ్ధమైన పెద్దమల్లు తిరుమలయ్యకు రూ.4 వేలను వైఎస్సార్ సీపీ నాయకులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ కుంపటి సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, అంకిత ప్రసాద్, బాలయ్య, లక్ష్మయ్య, క్రిష్ణుడు, చెన్నుపల్లె వెంకటేశ్వర్లు, దప్పిలి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

పుల్లలచెరువు: వ్యక్తిగత కారణాలతో 12 మంది వలంటీర్లు బుధవారం రాజీనామా పత్రాలను మల్లాపాలెం పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ఎం.నారాయణరెడ్డి, హనుంమతునాయక్, నవీన్, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అనూష, లక్ష్మానాయక్, కేశియానాయక్, యోహోషువా, ప్రేమయ్య, ఎం.సీవన్, రాణి ఉన్నారు. పత్రాలను ఎంపీడీవోకు అందజేయనున్నట్లు కార్యదర్శి హనమంత్‌నాయక్ తెలిపారు. వలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి తమకు పూర్తి సహకారం ఉండేదని, నాలుగున్నరేళ్ల పాటు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ఉపాధి పొందామన్నారు. నేడు కొంతమంది రాజకీయ పార్టీల నాయకులు తమ పట్ల అనుచితంగా వ్యవహరించడం వల్లే తాము మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

నిబంధనలు పాటించని బార్లపై చర్యలు


మాట్లాడుతున్న బాబ్జీరావు

మార్కాపురం: మార్కాపురం ఎక్సైజ్ పరిధిలో ఉండే బార్ అండ్ రెస్టారెంట్లపై నిఘా పెట్టాలని, నిబంధనలు అతిక్రమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బాబ్జీరావు ఆదేశించారు. బుధవారం ఆయన ఐఎంఎల్ డిపోలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్కాపురం పరిధిలో పనిచేసే ఎక్సైజ్ సిబ్బంది ఎన్నికల కోడ్ సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతిషాపులో ఒక వ్యక్తికి 3 మద్యం సీసాలకు మించి అమ్మవద్దని చెప్పారు. అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక, జోనల్ మేనేజర్ శివప్రసాద్, డిపో మేనేజర్ రాధాకృష్ణ, సీఐ కోటేశ్వరరావుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది

- ప్రశ్నల వర్షం కురిపిస్తున్న వృద్ధులు
- పింఛను సొమ్ము కోసం అవస్థలు పడిన అవ్వాతాతలు
- వలంటీర్లు ఉంటే ఇంటి వద్దే తీసుకునే వాళ్లమని ఆవేదన


దర్శి: సచివాలయంలో పింఛన్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పింఛన్‌దారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి ఇళ్ల వద్దే పింఛన్ పంపిణీ చేసేవారు. కానీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌తో ఫిర్యాదు చేయించారు. దీంతో ఎన్నికల కమిషన్ వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయకూడదంటూ ఆదేశాల్చింది. ఎన్నికల కమిషన్ నిర్ణయంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని 46,432 మంది పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

సచివాలయాల వద్ద పడిగాపులు

సచివాలయాల వద్ద బుధవారం పింఛన్ పంపిణీ జరుగుతుందని అధికారులు తెలిపారు. లబ్ధిదారులు ఉదయాన్నే సచివాలయాల వద్దకు చేరుకున్నారు. మండే ఎండల్లో గంటల తరబడి నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాంకుల నుంచి మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులు నగదు తీసుకొచ్చి పంపిణీ ప్రారంభించారు. పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మాపై ఎందుకీ కక్ష చంద్రబాబు?

దర్శి: ఇంట్లో కాలుపై కాలు వేసుకుని కూర్చొని ఉంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లతో ఇంటింటికీ పింఛన్ ఇచ్చాడని, అది సహించలేని చంద్రబాబు కుట్రలు చేసి మాపై ఎందుకు కక్షసాధిస్తున్నారని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం పింఛన్‌ల కోసం వృద్ధులు సచివాలయాల వద్ద బారులు తీరారు. దర్శి పట్టణంలో రూ.1.20 కోట్లు, దర్శి మండలంలో రూ. 1.96 కోట్లు పింఛన్‌దారులకు సచివాలయాల్లో అందజేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయాలు వ్యవస్థే లేకుంటే పింఛన్‌లు పంపిణీకి ఇంకా ఇబ్బందులు జరిగేని వృద్ధులు చెప్తున్నారు. ఈ ఐదేళ్ల జగనన్న పాలన బాగుందని స్పష్టం చేస్తున్నారు. కరోనాలో కూడా భయపడకుండా వలంటీర్లు మా ఇంటికే వచ్చి పింఛన్‌లు ఇచ్చారని గుర్తు చేసుకుంటున్నారు.

పింఛన్ కోసం పడిగాపులు

గిద్దలూరు రూరల్: చంద్రబాబు కుటిల రాజకీయానికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు సైతం ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వలంటీర్లతో పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పంపిణీ చేసే ప్రక్రియను ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో పింఛన్ పంపిణీలో వలంటీరులు పాల్గొనకూడదని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. లబ్ధిదారులు పింఛన్ డబ్బుల కోసం కార్యాలయాల ఎదుట పడిగాపులు కాయాల్సి వచ్చింది. గిద్దలూరు నగరం పంచాయతీ 20 వార్డుల పరిధిలో మొత్తం 3455 మంది, రూరల్ పరిధిలో 6890 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి పింఛన్ పంపిణీ చేసేందుకు అధికార యంత్రాంగానికి ఒకింత ఇబ్బందిగానే మారిందనే చెప్పవచ్చు. తహసీల్దార్ కార్యాలయం వద్ద సచివాలయం, పోస్టాఫీసు వద్ద సచివాలయాల వద్ద లబ్ధిదారులు ఉదయం నుంచే పడిగాపులు కాశారు. స్థానిక కమిషనర్ వి.శ్రీనివాసరావు లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా సచివాలయాల వద్ద టెంట్లు, నీటి వసతి ఏర్పాటు చేశారు.


మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు


బేస్తవారిపేట సచివాలయం వద్ద పింఛన్ కోసం వచ్చిన లబ్ధిదారులు

పింఛన్‌దారులకు మజ్జిగ పంపిణీ

పుల్లలచెరువు: సచివాలయాల వద్ద పింఛన్‌దారులు పడుతున్న ఇబ్బందులను చూడలేక వైఎస్సార్ సీపీ కార్యకర్తలు మజ్జిక ప్యాకెట్స్ బుధవారం సచివాలయం వద్ద పంపిణీ చేశారు. పింఛన్ కోసం సచివాలయాలకు వస్తున్న వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉచితంగా మజ్జిగ ప్యాకెట్‌లు పంపిణీ చేశామని తెలిపారు. మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, నాయకులు నాయక్, దినేష్, పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: పింఛన్ల కోసం అవ్వ, తాతలు, దివ్యాంగులు బుధవారం సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేయకుండా పచ్చ దండు చేసిన నీచమైన కుట్ర ఫలితంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాంకుల నుంచి డబ్బులు సకాలంలో డ్రా చేసుకోక పోవడం కూడా వారికి శాపంగా మారింది. ఉదయం 6 గంటలకే నడవలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధులు సైతం ఆయా ప్రాంతాల్లోని సచివాలయం వద్దకు చేరారు. పింఛన్ల పంపిణీ జరగదని తెలియడంతో వారు ఆవేదనకు గురయ్యారు. కొంతమంది భోరున విలపించారు. స్టోర్ బియ్యం తెచ్చుకోవటానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని, పింఛన్ ఇప్పిస్తే బియ్యం తెచ్చుకుంటానని తమ్మినేని కాశమ్మ వేడుకుంది. రెండు రోజుల నుంచి సచివాలయం వద్దకు వచ్చి వెళ్తున్నానని, పింఛన్ ఇవ్వకుంటే కోడలు అన్నం పెట్టదని మరో వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తమ ఉసురు చంద్రబాబుకు తగలక పోతుందా...అంటూ వారు శాపనార్థాలు పెట్టారు.

మార్కాపురం రూరల్/పొదిలి/కొనకనమిట్ల: మార్కాపురం మండలంలోని దరిమడుగు, వేములకోట, చింతగుంట్ల, రాయవరం, బొడిచర్ల, గజ్జలకొండ తదితర గ్రామాల్లో పింఛనుదారులు అవస్థలు పడ్డారు. ఎండ మండుతుండటంతో సచివాలయాల వద్దకు చేరుకునేందుకు యాతన అనుభవించారు.

☛ పింఛను సొమ్ము కోసం పొదిలి పట్టణ పరిధిలో సచివాలయాల వద్దకు లబ్ధిదారులు క్యూకట్టారు. మధ్యాహ్నం నుంచి నగదు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా కొందరు వృద్ధులు మాత్రం ఎండలో రాలేమని భావించి ఉదయమే సచివాలయాలకు చేరుకున్నారు. నగదు ఇచ్చే వరకు పడిగాపులు కాశారు. ఆటో బాడుగకు వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చిందని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు.

☛ కొనకనమిట్ల మండలంలో 6500 మంది పింఛను లబ్ధిదారులున్నారు. వీరిలో సగం మందికి పైగా సచివాలయాల వద్దకు కష్టం మీద చేరుకుని పడిగాపులు కాశారు. కాగా వలంటీర్ల సేవలను కుట్రలు చేసి అడ్డుకున్నారంటూ చంద్రబాబుపై నియోజకవర్గ వ్యాప్తంగా వృద్ధులు, దివ్యాంగులు శాపనార్థాలు పెట్టారు.

కొమరోలు: సంక్షేమ పథకాలు అమలులో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేస్తున్న గ్రామ వలంటీర్లపై టీడీపీ నాయకులు చేసిన కుట్రతో వారిని ఎన్నికల కమిషన్ పక్కన పెట్టింది. దీంతో వలంటీర్ల నిస్వార్థ సేవకు ఆటంకం కలిగింది. సామాన్య ప్రజలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 58 నెలల తర్వాత పింఛన్ల కోసం లబ్ధిదారులకు ఎదురు చూసే పరిస్థితిని టీడీపీ నాయకులు తీసుకొచ్చారు. ప్రతినెలా 1వ తేదీన ఉదయాన్నే ఇంటికి వచ్చి మరీ పింఛన్ నగదు అందించే వలంటీర్ కనిపించక పోవడంతో లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది. గ్రామ సచివాలయాల వద్ద తెల్లవారుజాము నుంచే పింఛన్ కోసం లబ్ధిదారులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి టీడీపీ అండ్ కో తీసుకొచ్చింది.

వలంటీర్లే పింఛన్ ఇవ్వాలి:



గతంలో వలంటీర్లు పింఛన్ ఇచ్చేవాళ్లు. సుదూర ప్రాంతంలో పనులు చేసుకుంటున్నాం. గతంలో బస్ దిగగానే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చి వెళ్లే వారు. వెంటనే బస్ ఎక్కి వెళ్లేవారం. ఇప్పుడు సచివాలయంలో తీసుకోమంటున్నారు. ఎవరిని అడగాలో తెలియదు. అంతా అయోమయంగా ఉంది. మళ్లీ జగనన్న వలంటీర్లతోనే పింఛన్ అందించాలి.

బత్తుల పద్మ, శివరాజనగర్

మంచంలో ఉంటే ఎలా రావాలి:



మూడేళ్ల నుంచి పింఛన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారు. ఈ వయసులో సచివాలయాల వద్దకు వెళ్లాలంటే భయం వేస్తోంది. నడవలేని వాళ్లం ఎలా వెళ్లాలి. మధ్యలో ఏమైనా జరిగితే దిక్కెవరు? వలంటీర్లు వద్దని చంద్రబాబు చేసిన పనికి అందరూ కష్టాలు పడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. వికలాంగులు, వృద్ధులు, మంచాల్లో ఉండే వాళ్లు సచివాలయాల వద్దకు ఎలా వెళ్లాలి?

వనపర్తి వెంకట రమణారావు


తర్లుపాడు సచివాలయం వద్ద..


పొదిలిలో పింఛను కోసం వచ్చిన లబ్ధిదారులు


వై.పాలెం: బియ్యం తెచ్చుకుంటానని వేడుకుంటున్న తమ్మినేని కాశమ్మ

గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపింది జగనే

- తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దదోర్నాల: నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వరంలో మన మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమంలో భాగంగా చింతల, తుమ్మలబైలు, చిన్నారుట్ల గిరిజన గూడేల్లో తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. ఆదివాసీలు అనాదిగా అటవీ సంపదను కాపాడే అడవి తల్లి ముద్దుబిడ్డలని కొనియాడారు. ప్రభుత్వం చెంచు గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. చెంచు గిరిజనుల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. చెంచు గిరిజనుల కోసం ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చిన్న రోగాలకే ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనుల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. గతంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనుల కోసం మండల కేంద్రంలో సుమారు 50 కోట్లతో గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుందని వివరించారు. 2008 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అటవీ హక్కుల చట్టం ఏర్పాటు చేసి గిరిజనులు సాగు చేసుకునే భూములపై వారికే హక్కు కల్పించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఐటీడీఏ శ్రీశైలం పరిధిలోని అప్పటి ప్రకాశం, కర్నూలు, గుంటూరు జిల్లాలో ఎన్నో వేల మంది చెంచు రైతులకు అటవీ భూమిని పంపిణీ చేశారని చెప్పారు. విప్లవాత్మకమైన నిర్ణయాలతో వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడెంలోని రాయాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గూడేల్లో పర్యటించిన తాటిపర్తికి ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, చింతల సర్పంచ్ వెంకటయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల రసూల్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, శింగా ప్రసాద్, యక్కంటి మల్లారెడ్డి, లింగారెడ్డి, లాలూనాయక్, కర్రా మల్లారెడ్డి, షేక్షావలి, వెన్నా కాశిరెడ్డి, మొద్దు తిరుపతిరావు, బుజ్జి పాల్గొన్నారు.


గిరిజన మహిళలకు అభివాదం చేస్తున్న తాటిపర్తి

వైఎస్సార్ సీపీలో చేరిన వార్డు మెంబర్


వైఎస్సార్ సీపీలో చేరిన వార్డు మెంబర్ ఇబ్రహీం

కంభం: కంభం పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీకి చెందిన 5వ వార్డు మెంబర్ షేక్ ఇబ్రహీం బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయం కోసం కష్టపడి పనిచేస్తానని తెలిపారు. కోనేటి వీధికి చెందిన మాజీ వార్డు మెంబర్ మాబూవలి, జూనియర్ స్టార్‌బాషా, హఫీజ్‌లు వైఎస్సార్ సీపీలో చేరగా వారికి కృష్ణమోహన్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్ సీపీది సంక్షేమ ప్రభుత్వం


ఇస్త్రీ బండి వద్ద ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య, షంషేర్, ఇస్మాయిల్ తదితరులు

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో సంక్షేమ పాలనను కొనసాగించేందుకు వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని ఆ పార్టీ యువ నాయకుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని 10, 11, 27వ వార్డుల్లో ఆయన స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. కృష్ణచైతన్యకు స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. కౌన్సిలర్లు కరీంబాషా, సిరాజ్, కొత్త కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, గొలమారి శ్రీనివాసులరెడ్డి, పి.మురళీ, బత్తుల సుబ్బారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు బి.బాలకృష్ణారెడ్డి, అమీరుల్లాఖాన్, పత్తి రవిచంద్ర, ప్రమీలారెడ్డి, పోరుమామిళ్ల విజయలక్ష్మి, నళిని, దుర్గ, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్‌బాషా, మాజీ వైస్ చైర్మన్ షేక్ షెక్షావలి, కాటమయ్య, కరీముల్లా, హుస్సేన్, సతీష్,ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కంభం: పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే కొలమానంగా తీసుకొని సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతోందని గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగంగుంట్ల, ఎల్‌కోట, ఔరంగబాద్, హజరత్‌గూడెం, రావిపాడు, దరగా పంచాయతీల్లో ముఖ్యనాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి ఓటు వేయకున్నా ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్‌లు యేలం వెంకటేశ్వర్లు, నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, మాసాని సుజాత, పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, వరికుంట్ల సుబ్బారావు, పెద్దకోటేశ్వరరావు, ఎంపీటీసీలు పాలగిరి శ్రీదేవి, కోట సుబ్బయ్య, వైస్ ఎంపీపీ ఆసియా, రఫి, ఆనంద్, సయ్యద్ సలీం, పాలగిరి శరభారెడ్డి, వెంకటరామిరెడ్డి, డిష్‌బాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

సంక్షేమ పథకాలతో అభివృద్ధి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని నల్లబండ బజారు, బృందావన కాలనీ, పాములపల్లెరోడ్డుల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. గిద్దలూరులో నాగార్జునరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, ఏఎంసీ మాజీ చైర్మన్ కోటా నరసింహులు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, చాడేశ్వరి, నాసరి సుభాషిణి, బాలిరెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు గుల్లా రామకృష్ణారెడ్డి, పర్చూరి నాగేశ్వరరావు, షేక్షావలి, సంద్యాల బాలుయాదవ్, గర్రె వెంకట సుబ్బారావు, పాలుగుళ్ల నరసింహారెడ్డి, సునిల్ రెడ్డి, షేక్ మస్తాన్‌వలి, నాసరి శ్రీను, పగడాల వెంకటేశ్వర్లు, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, హారోన్, అపర్ణరెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోటా మృతి

గిద్దలూరు రూరల్: మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు కోటా నరసింహులు (72) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం తిమ్మాపురం గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో జరిగింది. గిద్దలూరు పట్టణంలోని పాములపల్లె రోడ్డులో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని సాయంత్రం ఇంటికి వెళ్లాడు. అనంతరం ఇంటి వద్ద నుంచి ఆంజనేయస్వామి ఆలయంలో ఫోన్‌లో మాట్లాడుతూ ఒక్కసారిగా కుప్పకూలి కిందపడిపోయాడు. స్థానికులు చికిత్స కోసం పట్టణంలోని డీజీఆర్ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందాడు. ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఎమ్మెల్యే కేపీ సంతాపం తెలిపారు.

అవ్వాతాతలపై రాజకీయాలు తగవు

- వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): పేద, బడుగు, బలహీన వర్గాల్లోని అవ్వాతాతలపై చంద్రబాబునాయుడు కుటిల రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం, తోటవెంగనపాలెం, దోసకాయలపాడు గ్రామాల్లో బుధవారం రాత్రి మన ఊరికి మన శివన్న ఎన్నికల ప్రచారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు పూల వర్షం కురిపిస్తూ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో నాయకులు క్రేన్ సాయంతో గజమాలలతో స్వాగతం పలికారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న తనపై నమ్మకంతో దర్శి సీటు కేటాయించినందుకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. జగనన్న కోసం వీరవిధేయుడిగా పని చేస్తానన్నారు. చంద్రబాబునాయుడు వలంటీర్ల వ్యవస్థపై కుట్ర పన్ని అవ్వతాతలకు అందే పెన్షన్‌ను ఇంటికి అందకుండా రాజకీయాలు చేయడం తగదన్నారు. పింఛన్‌దారులు ఉదయం నుంచి మండుటెండలో నరక యాతన పడుతుంటే చంద్రబాబునాయుడు రాక్షసానందం పొందుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో అవ్వతాతలే ఓటుతో చంద్రబాబుకి తగిన గుణపాఠం చెప్పాలని బూచేపల్లి పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంకనాగార్జునరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘ మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, కోటా రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, బెల్లంకొండవారిపాలెం, దోసకాయలపాడు సర్పంచ్‌లు పోశం సుమలతాశ్రీకాంత్‌రెడ్డి, కోటా శివలక్ష్మీవెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ గూడా సరస్వతీ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.


బూచేపల్లి కుటుంబ సభ్యులకు స్వాగతం పలుకుతున్న అభిమానులు, నాయకులు

టీడీపీ నాయకుల చీప్ ట్రిక్స్

కురిచేడు: దర్శి టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్‌సాగర్ ఎదుట ఆ పార్టీ గ్రామస్థాయి నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. టీడీపీకే చెందిన ఆరుగురిని ఒకచోట చేసి వారు కొత్తగా పార్టీలో చేరుతున్నట్లు సృష్టించి ప్రచారం చేసుకున్నారు. మండలంలోని ఎన్‌ఎస్‌పీ అగ్రహారం గ్రామానికి కాట్రాజు సోదరులు ఒకే పార్టీలో ఇరువర్గాలుగా విడిపోయి మండలంలోని రెండు వర్గాల్లో చెరో వైపు చేరారు. తమ్ముడుపైన అన్న, అన్నపైన తమ్ముడు విమర్శలు చేసుకుంటూ తమకంటే తమకే బలం ఉందని నాయకుల వద్ద రుజువు చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కాట్రాజు వెంగయ్య తన గ్రామానికి చెందిన పామిశెట్టి సుబ్బయ్య వైఎస్సార్ సీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. మిగతావారు కాట్రాజు ప్రతాప్, కాట్రాజు ఏడుకొండలు, పామిశెట్టి శేషాద్రి, కాట్రాజు వెంకటేశ్వర్లు, ఓబులాపురం వెంకట్రావులు టీడీపీకి చెందిన వారు. వారికి స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం కండువాలు లలిత్‌సాగర్‌తో కప్పించడంతో సొంత పార్టీలోనే నవ్వుకుంటున్నారు.


టీడీపీ వారికే కండువాలు కప్పుతున్న లలిత్ సాగర్

మల్లంపేటలో ఎన్నికల ప్రచారం

దొనకొండ: మండలంలోని మల్లంపేట పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచారం జరిగింది. గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు 29వ బూత్ ఎస్సీ పాలెంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధమంటూ ఇంటింటి ప్రచారం చేశారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధి ఎజెండాతో ముందుకు సాగుతున్నారని వివరించారు. పథకాలు యథావిధిగా కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మీ సమస్యలు చెప్పండి నాయకులకు చెప్పి పరిష్కరిస్తామని ఓటర్లకు వివరించారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను పేరు పేరునా కోరారు. కాలూరి అజయ్‌రమణ, గుమా ఆదినారాయణ, దూదేకుల ఇస్మాయేల్, యరగొర్ల బాలకృష్ణ, బత్తుల శ్రీను, ముడమంచు చిన్న మసలయ్య, ఐనోలు నాగేశ్వరరావు చౌదరి, గురవయ్య చౌదరి, ఫిలిప్, స్వామిదాసు, యోబు, బాలస్వామి, రాములు, విల్సన్‌బాబు, తిమోతి, యలమంద, ప్రభుదాసు, భాస్కర్, రాజశేఖర్, పోలయ్య పాల్గొన్నారు.


ఓటర్లకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

ప్రజల దాహార్తి తీర్చండి

మార్కాపురంటౌన్: ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్‌సీవీకే నిలయం (రీడింగ్ రూం) సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి కోరారు. బుధవారం రీడింగ్ రూం ఆధ్వర్యంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అధ్యక్షుడు డాక్టర్ బాలసుబ్బారావు, ఉపాధ్యక్షులు డాక్టర్ శాసనాల బ్రహ్మం, జాయింట్ సెక్రటరీ ఎం మోహన్‌రెడ్డి, కోశాధికారి పి మల్లిఖార్జునరావు, గుంటక వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.